



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 31 డిసెంబర్ 2025


## అనుమతుల పేరుతో.....

# మైనింగ్ దందా

### రోడ్డు పనుల నడుమ డంపర్ల దండయాత్ర చెట్లు నరికి మట్టి తరలింపు పర్యావరణానికి ముప్పు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని తేర్‌పోల్ మల్లేపల్లి గ్రామల శివారులో ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో దశాబ్దాలుగా సాగిన మైనింగ్ అక్రమాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. తెర్పోల్ 34 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి, మల్లేపల్లి 300 సర్వే నెంబర్ ప్రైవేటు భూమిలో గత 50 ఏళ్లుగా పలుగు రాళ్ల తవ్వకాలతో భారీ క్వారీ గుంతలు ఏర్పడి, ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది.నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరగడంతో 25 గజాల లోతైన గుంతలు ఏర్పడి, గతంలో పశువులు మృతి చెందడం, మనుషులు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. గుంతలను పూడ్చాల్సిన బాధ్యతను వ్యాపారస్తులు విస్మరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మల్లేపల్లి%–%హరిదాస్‌పూర్ మధ్య రూ.17 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న సమయంలో, మైనింగ్ అనుమతుల పేరుతో భారీ డంపర్లతో మట్టి తరలింపు జరుగుతోంది. మల్లేపల్లి చెరువు కట్టపై రోడ్డు కటింగ్ వల్ల ప్రస్తుతం సింగిల్ వే మాత్రమే ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మైనింగ్ ప్రాంతంలో ఉన్న పెద్ద చెట్లను

మిగతా 2 లో..

## పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు

# మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని

మిగతా 2 లో..

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతా రామ లక్ష్మణుల శావా ఊరేగింపు లో పాల్గొన్న జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రామ్ నగర్ రామ్ మంధిర్ లో గరుత్మంతుడు పై ఆసీనులైన సీతా రామ లక్ష్మణుల ను శావా పై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కొన్ని దశాబ్దాలుగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతా రామ లక్ష్మణుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. గరత్మంతుడి పై ఆసీనులైన లక్ష్మణ సహిత శ్రీ సీతా రామ చంద్రుల దేవతా మూర్తుల ఊరేగింపు లో జగ్గారెడ్డి తో పాటుగా

మిగతా 2 లో..

## వైకుంఠపురం లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు సంగారెడ్డి పట్టణం లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వైకుంఠ పురం శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . స్వామి వారి పల్లకి సేవలో భక్తులతో కలసి పాల్గొన్నారు . దేవాలయం అభివృద్ధికి, రాజగోపురం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.



# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన

మిగతా 2 లో..

# పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా వినియోగించాలన్నారుపి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎంఈఓలు వ్యక్తిగతంగా పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎం ఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ్‌మాస్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నుండి నిజాంపేట వరకు బస్సు పునరుద్ధరణ గురించి వినతి పత్రం అందజేత

**రామాయంపేట మేజర్ న్యూస్ ....................**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామ నూతన సర్పంచి నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి మంగళవారం రోజున కామారెడ్డి ఆర్టీసీ డిపోకు వెళ్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ గతంలో రోడ్డు బాగు లేనందున నిలుపుదల చేశామని రోడ్డు బాగు అయ్యిందని తెలుపుతున్నారు కనుక బస్సు పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మా గౌడ్, దేశెట్టి లింగం, వార్డు సభ్యులు ఎండి రహీం, ఎండి షానమాదు, మద్దికుంట శ్రీనివాస్, మెట్టు వెంకట్, నాతివంశీ, సద్దాం, పాకాల దేవరాజు, కమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్లిప్పర్స్ డబ్బా లో అగ్ని ప్రమాదం

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని చెప్పుల దుకాణంలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది, పట్టణం కి చెందిన రాగిశెట్టి రాజమణి మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో చెప్పుల దుకాణం నుంచి తెల్లవారుజామున అకస్మాత్తుకంగా మంటలు చెలరేగాయి అయ్యాయి, సుమారు 80, వేల రూపాయలు నష్టం జరిగినట్లు బాధితురాలు తెలిపారు, అగ్ని ప్రమాదానికి కారణాలు పూర్తిగా తెలియ రాలేదు,

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ గురునాథ్

**రేగోడు మేజర్ న్యూస్:**

మండలంలోని ప్యారారం ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ గురునాథ్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సరిగ్గా విద్య బోధన చేస్తున్నారా లేదా?... మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి ఎంఈఓ తెలుసుకున్నారు. మెను ప్రకారం మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టడం లేదని పప్పుచారు అన్నమే పెడుతున్నారని విద్యార్థులు తెలిపారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనంతో పాటు దినం తప్పించి దినం కోడిగుడ్డు, రాగి జావా పెట్టాలని లేని ఎడల వంట నిర్వాహకుల బిల్లునుండి కట్ చేయడం జరుగుతుందని,అవకతవకల పాల్పడితే మధ్యాహ్న భోజనం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హెచ్చరించారు.

# తూప్రాన్ లో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు...

## ఉత్తర ద్వారా నరసింహ క్షేత్రాన్ని దర్శించిన భక్తులు..

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రామాలయం సమీపంలో అతి పురాతనమైన ఉత్తర ద్వారా శ్రీ కూర్మనాలసింహస్వామి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి నరసింహ స్వామికి అభిషేకం, ద్వ జారోహణము విష్ణు సహస్రనామ పారాయణ మరియు అభిషేకాలు నిర్వహించారు.. పురోహితులు అహోబిలం ప్రవీణ్ అహోబిలం హరిప్రసాద్ యాదగిరి స్వామి నిర్వాహకులు కంటయపాలెం వేణుగోపాల్, శ్రీ చూర్ణం విద్యాసాగర్, పేర్ల మధుసూదన్, డాక్టర్ ప్రదీప్ సింహ, శ్రీధర్, సురేష్ రాము తదితరులు పాల్గొన్నారు..దర్శించుకున్న ప్రముఖులు తూప్రాన్ ఎస్సై యాదగిరి మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, పల్లెర్ల బాలేష్ గుప్తా, గడప దేవేందర్, కమ్మరి శ్రీధర్, మాలే సంతోష్ గుప్తా, చిటిమిళ్ల అనిల్ కుమార్, సుభాష్ రెడ్డి, బిజెపి నాయకులు తాటి విట్టల్ మహేష్ గౌడ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## అనుమతుల పేరుతో..... మైనింగ్ దందా

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతుల్లేకుండా తొలగిస్తూ మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలతో ఇప్పటికే కాలుష్యం పెరుగుతున్న ఈ ప్రాంతంలో చెట్ల తొలగింపుతో పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తేర్‌పోల్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు, తహసీల్దార్, మైనింగ్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించింది. మైనింగ్ పనులను వెంటనే నిలిపివేసి, భారీ లారీలను రోడ్లపై నిషేధించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే వివిధ పార్టీల, ప్రజాసంఘాల మద్దతుతో ఉద్యమానికి దిగుతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

పెద్ద ఎత్తున భక్తులు భజన లు చేస్తూ, పాటలు పాడుతూ పాల్గొన్నారు. జగ్గారెడ్డి స్వయంగా భజన పాటలు పాడుతూ ఊరేగింపు లో పాల్గొన్నారు. రామ్ మందిర్ నుండి మొదలుకొని భవాని మందిర్ మీదుగా సంగారెడ్డి పట్టణం లో శావా తో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ లో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. రామ్ మందిర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కాసీంపూర్ తాండ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ లౌడ్య రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సంఘాల వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, మహిళా సంఘాల అధ్యక్షురాలు నీల రేణుక,మహిళా గ్రూప్ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మరియమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్ రెడ్డి

**తూప్రాన్, మేజర్ న్యూస్:**

ద సాల్వెంట్ ఆర్మీ రిటైర్డ్ మేజర్ కడిమే మరియమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి నివాళులు అర్పించారు . తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, కుమ్మరి రఘుపతి, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, కోవూరు శ్రీనివాస్ గుప్త, ద సాల్వెంట్ ఆర్మీ లెఫ్టనెంట్ కమాండర్ లు, వివిధ చర్చిల ఫాస్టర్ లు, వారి బంధువులు. కడిమే వరప్రసాద్, మోజెస్ లను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.



# న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు పాటించాల్సిందే



**రాయికోడ్ ,సూర్య మేజర్ న్యూస్**

2025 సంవత్సరం ముగిసి 2026వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి న్యూ ఇయర్ జరుపుకోనున్న సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు వేడుకలు జరుపుకోవాలని రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ మండల ప్రజలకు సూచించారు మంగళవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ పోలీస్ స్టేషన్ లోస్థానిక విలేకరుల సమావేశం మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం నిబంధనలు ఉన్నాయని, వాటిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై, రోడ్ల పైన కేకులు కటింగ్ చేయరాదని, హెూటల్స్ ,రెస్టారంట్స్ లలో సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే ఈవెంట్లలో డ్రగ్స్, ఇతర నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవల్ లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతమంలో పోలీసులు ప్రత్యేక తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ నిఘా ఉంటుందని, అత్యవసర సమయంలో ఏదైనా సాయం కోసం వెంటనే డైల్ 100 లేదా 112 కి కాల్ చేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి వంటి పవిత్ర దినంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ఎంతో శుభప్రదమని ఎమ్మెల్యే పేర్కొన్నారు... సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు...

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆధర్శ్ రెడ్డి

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆధర్శ్ రెడ్డి , భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆధర్శ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షత కోసం ప్రార్ధనలు చేశారు.ఆలయ వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# వెన్నెముక దెబ్బతిన్న బాధితునికి చేయూత

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అర్అడ్అర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గుగ్గులోతు భాస్కర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదం కారణంగా వెన్నెముక దెబ్బతిని మంచానికి పరిమితమైనారు. అదే గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ యాదవ్ కు విషయం తెలుపగా ఆ కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ముందుకు వచ్చి గుగ్గులోతు భాస్కర్ కుటుంబానికి అండగా నిలబడాలని అన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు, రాజయ్య, స్వామి,స్వామి,కృష్ణ, శేఖర్, యాదయ్య, ప్రశాంత్, బాలరాజ్, శ్రీకాంత్, జహీందర్, శ్రీకాంత్, సాయి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయన్ఖేడ్ నియోజకవర్గం పవిత్ర వైకుంఠ ఏకాదశి మహెూత్సవ సందర్భంగా ప్రసిద్ధి చెందిన దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంగళవారం దర్శించుకోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి స్వామి వారి అనుగ్రహంతో మా ప్రాంత అభివృద్ధి మరింత బలపడుతుంది స్వామి వారినీ వేడుకున్నారు

## వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి దయ అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ ఉత్సవంలో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మంచి నీటి నల్ల

### గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడి

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ప్రతి ఇంటికి మంచి నీటి నల్ల కనెక్షన్ ఇస్తామని, తాము ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో విద్యుత్ విదీ దీపాలు, తాగు నీరు సమస్య వెంటనే పరిష్కారిస్తానని రాయిపల్లి (డి) సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో చెడిపోయిన పైప్ లైన్ ను సరి చేయించి నీటి సమస్య రాకుండ చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు హరిష్ రావు సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, త్వరలో తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని తెలిపారు.



# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచికరంగా వండి వడ్డన చేయాలి



## మండల విద్యాధికారి శంకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం రోజున సదాశివపేట మండలంలోని సూరారం,ప్రాథమిక పాఠశాల నెంబర్-3 లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.సూరారం ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే విధానం పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వారి ఆరోగ్యం, పోషణకు అత్యంత ముఖ్య మైనది, అందువల్ల మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తయారీ, వడ్డన చేసే విధానం తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు.వంట చేసే సిబ్బంది పరిశుభ్రతకు ప్రాధా న్యం ఇవ్వాలని,వంట ప్రారంభించే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలని, వంటగదిలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని,బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనె తదితర పదార్థాలు నాణ్యత కలిగినవిగా ఉండాలని, పాడైన లేదా గడువు ముగిసిన పదార్థాలను వినియోగించరాదని,వంటకు, కూరగాయలు శుభ్రం చేయడానికి మంచినీటినే ఉపయోగించాలని,ఆహారం పూర్తిగా ఉడికేలా చూడాలని,వంటగది మరియు నిల్వ ప్రాంతాల్లో పురుగులు, ఈగలు, ఎలుకలు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వండిన ఆహారాన్ని ఎక్కువసేపు ఉంచకుండా, సమయానికి విద్యార్థులకు అందించాలని,వంటగది వద్ద మంటలు, వేడి పాత్రల విషయంలో జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని,మధ్యాహ్న భోజన పథకం విజయవంతంగా అమలయ్యేందుకు సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల నెంబర్-3లో విద్యార్థులు వారి వారి తరగతులకు చెందిన పాఠ్యాంశాలలో రూపొందించి టి.ఎల్.ఎం చాలా బాగుందని, వారిని అభినందించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు శివశంకర్,మంగ,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ లోవెలసిన శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రం లో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికై భక్తులు బారులుతీరారు, వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని తనివితీరా దర్శించారు. అభిషేకాలు భజనలు ఆట పాటలతో గుడి ప్రాంగణం మార్మోగిపోయింది. సదాశివపేట పరిసర గ్రామ భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటాచలదివ్య కేత్రంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న దేవనాద జీయర్ స్వామి ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. ఈ ఉత్సవంలో విజయసారథి స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ చిలువరీ వెంకటేశం. గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్. మల్లారెడ్డి.వైద్య నాథ్. బలరాం శ్రీనివాస్. గాజుల శ్రీనివాస్. పెద్ద గొల్ల నగేష్. సోలాపురం రాజు. తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు తప్పనిసరి

## ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

## బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## ఎస్ఐ సోమేశ్వరీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే వేడుకలు నిర్వహించాలని కొండాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సోమేశ్వరీ సూచించారు.డిసెంబర్ 31 రాత్రి మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కొండాపూర్ మండల బైపాస్ రహదారి వెంబడి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, రాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, స్టంట్స్, త్రిబుల్ రైడింగ్, శబ్ద కాలుష్యం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ కార్యక్రమాలకు పోలీసు అనుమతి లేదని, డీజేలు, టపాసులు నిషేధమని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం విక్రయించరాదని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు వ్యక్తిగత, బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా కొండాపూర్ పీఎస్‌ను సంప్రదించాలని ఎస్ఐ సోమేశ్వరీ ప్రజలను కోరారు.



# ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



నూతన సంవత్సర వేడుకల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపిన రోడ్లపై ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించిన కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. మైనర్లు వాహనం నడిపితే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని అని అన్నారు. ఎక్కువ శబ్దం వచ్చే డిజె ను వినియోగించరాదని ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న పాలకులు

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అసీస్సులు కొన్ని దశాబ్దాలుగా వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని చిన్న చేల్మేడ గ్రామ సర్పంచ్ గాయత్రి రుద్ర కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు భజనలు చేస్తూ ముక్కోటి తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

# వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భక్తులు

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మునిపల్లి మండల పరిధిలోని బుధేరా గ్రామంలో శ్రీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అసీస్సులు కొన్ని దశాబ్దాలుగా వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ విద్యా సాగర్, నాయకులు ఎం. నర్సింలు, సంగన్న పాటిల్, విజయకుమార్ లు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు భజనలు చేస్తూ ముక్కోటి తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

# అక్రిడిటేషన్ కార్డుల పేరుతో జర్నలిస్టులను విడగొట్ట వద్దు

- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి వినతి పత్రం అందజేత
- నూతన జీవోతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం
- జీవో నెంబర్ 252 ను సవరించాలి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని టియుడబ్ల్యూజే (%౧%-143)డిమాండ్ చేసింది. అసెంబ్లీ సమావేశాలు నడుస్తూ నేపథ్యం లో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ల విషయం పై 252 జీవో సవరణ చేసే విషయాన్ని అసెంబ్లీ లో లేవనెత్తాలని ఉమ్మడి మెదక్ జిల్లా శాసన మండలి సభ్యుడు యాదవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని అన్నారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని నూతనంగా వచ్చిన ఈ జీవోను బట్టి తెలుస్తుందనీ, ఇలా జరిగితే జర్నలిస్టులకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేసినట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై మీరు సభలో చర్చించి ప్రభుత్వానికి మీ ద్వారా తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు కరుణాకర్, ఆభోద్దీన్, రాజు, ప్రవీణ్, మల్లేశం, ఖాదర్ పాషా, మురళి, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బసవలింగేశ్వరుడికి మాజీ కౌన్సిలర్ ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలోని బసవ లింగేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బసవ లింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకోవడం జరిగిందన్నారు. ప్రజలంతా సుఖ:సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ధర్మ రెడ్డి, చంద్రరెడ్డి, చక్రపాణి, మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, పెంటరెడ్డి, ఆవుల రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ధర్మ రావు, సతయ్య, శ్రీనివాస్, లింగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదినం

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



పటాన్ చెరు పట్టణ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని..ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి స్వామి వారి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గజ్వేల్ సి ఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళి తో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా అన్నప్రసాదం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,గాడిపల్లి భాస్కర్, ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాస చార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కైలాస లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ... అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.

# మద్దూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆసిఫ్....

**మద్దూర్/మేజర్ న్యూస్....**




మద్దూర్ నూతన ఎస్సైగా మంగళవారం మహమ్మద్ ఆసిఫ్ స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. మద్దూర్ ఎస్సైగా పనిచేసిన షేక్ మహబూబ్ సిద్దిపేట టూ టౌన్ ఎస్సైగా బదిలీపై వెళ్లగా అక్కడ పనిచేస్తున్న మహమ్మద్ ఆసిఫ్ మద్దూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఆసిఫ్ ను చేర్యాల సీఐ శ్రీను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు కిటకిటలాడిన ఆలయాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలను కిటకిటలాడాయి. ఈ మేరకు మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమలనాథ దేవాలయంలో మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించామని ఆలయ ఈవో రవి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తిరుమల స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకలకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామ ప్రజలు విచ్చేసి స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులువెంకట రామ్మోహన్ శర్మ,ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్, రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నిమ్జ్ భూములను పరిశీలించిన జేసీ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం న్యాంతాబాద్,రేజింతల్ గ్రామాల్లోని నిమ్జ్ భూములను మంగళవారం అడిషనల్ కలెక్టర్ మాధురి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షిలు పరిశీలించారు. ఈ సందర్భంగా నిమ్జ్ లో ఎంత భూమి ఎంత భూమి తీసుకున్నారు.. ఇప్పటి వరకు రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అంటూ సంబంధిత అధికారులను వారు అడిగి తెలుసు కున్నారు. వారి వెంట జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ ఎమ్మార్వో రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కృషితో తీరిన విద్యుత్ సమస్య..

## -నూతన ట్రాన్స్ పార్మర్,32పోల్స్ ఏర్పాటు పై రైతుల హర్షం...



**బెజ్జంకి,మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన పాపయ్య పల్లె రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ఇటీవల మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి రైతుల విద్యుత్ కు ఆటంకం లేకుండా నూతన ట్రాన్స్ఫార్మర్,32 పోల్స్,సరిపడ కేబుల్ వైర్ ఏర్పాటు చేయించారు.నూతన ట్రాన్స్ఫార్మర్ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.విద్యుత్ సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు విద్యుత్ సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యుత్ అధికారి మహేష్,ఆలయ చైర్మన్ ప్రభాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, నాయకులు రావుల నర్సయ్య,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,బండిపెల్లి రాజు,ఉప సర్పంచ్ దూమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు..

## -ఎస్సై బోయిని సౌజన్య




**బెజ్జంకి,మేజర్ న్యూస్:** మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై బోయిని సౌజన్య మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేస్తామని,రోడ్లపై కేకులు కోస్తూ సంబరాలు చేసుకోవడం నిషేధించినట్లు తెలిపారు.స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తమన్నారు. కుటుంబ సభ్యులతోనే సంబరాలు చేసుకోవాలని ఎస్ఐ సౌజన్య సూచించారు.

# టిపిటిఎఫ్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**గజ్వేల్, మేజర్ న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఐఓసీ కార్యాలయంలో టిపిటిఎఫ్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను మంగళవారం సాయంత్రం గజ్వేల్ డివిజన్ ఆర్డిఓ చంద్రకళ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రావణ్ కుమార్, మండల విద్యాధికారి వై కృష్ణ, టిపిటిఎఫ్ జోన్ కన్వీనర్ జల్లెల్ల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ బి రాజులు, జిల్లా మహిళా కార్యదర్శి బి మంజుల, పూర్వ అధ్యక్షులు ఏ రామచంద్రం, గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, విద్యాసాగర్, వర్గల్ మండల అధ్యక్షులు పర్వతం నరసయ్య, జగదేపూర్ మండల అధ్యక్షులు అక్కారం సత్తయ్య, సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, పరమేశ్వర్, ఎన్ మల్లేశం సీపీఐ నాయకులు రాజేశం, ఉపాధ్యాయులు వి శ్రీనివాస్, దీవెన, బంగ్లా వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయురాలు గీతాంజలి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చంద్రం, రాములు, డి శ్రీనివాస్, మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని .... రాజుదుర్మరణం

**కొండపాక మెజర్ న్యూస్.** రాజీవ్ రహదారిపై రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని బస్సు ఢీకొని మృతి చెందినఈ ఘటన మండలంలోని దుద్దెడ గ్రామంలో సోమవారం రాత్రిచోటుచేసుకుంది. త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం చిన్న కోడూరు మండలగోనెపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాజులు (42), సోమవారం సాయంత్రం సమయంలో దుద్దేడ గ్రామంలోని శంభు దేవుని గుడిలో దైవ దర్శనం చేసుకుని తిరిగి రోడ్డు దాటుతుండగా అదే సమయంలో కరీంనగర్ నుండి హైద్రాబాద్ వెళ్తున్న కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు వేగంగా అతన్ని ఢీకొట్టగా తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..



# మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అరెస్ట్.....

## స్టేషన్ వద్దకు తరలివచ్చిన పార్టీ నేతలు కార్యకర్తలు....



**మద్దూర్/మేజర్ న్యూస్....** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా తన సొంత పనులపై సోమవారం హైదరాబాదుకు వెళ్లిన మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిని పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేసి మద్దూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంగళవారం మధ్యాహ్నం అతనిని సిద్దిపేట జిల్లా కోర్టులో పోలీసులు హాజరు పరచగా కోర్టు తనకి బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు మద్దూర్ పోలీస్ స్టేషన్ కు మద్దూర్ దూల్మిట్ట మండలాలలోని సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు, పిఎసిఎస్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. కృష్ణారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై సైతం పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదుట కొంత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

# గజ్వేల్లో మరో 15 వార్డులు పెంచాలని వినతి

**గజ్వేల్ మేజర్ న్యూస్.** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో మరో 15 వార్డులు పెంచాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కి మల్లన్నసాగర్ ఆర్ ఆర్ కాలనీ కలవడంతో ఒక్కో వార్డులో 1200 ఓట్లు పెరిగాయని, అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని తెలిపారు.

# సర్పంచ్ కమలాకర్ యాదవ్ కి సన్మానం....

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...** దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చెట్కూరి కమలాకర్ యాదవ్ ని గాంధీభవన్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ లు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పార్టీతోపాటు ప్రజా సమస్యలపై ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తులకు తప్పకుండా ప్రజలు పట్టం కడతారని అన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉండేవారికి తప్పకుండా ప్రతిఫలం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దళిత సర్పంచ్ అభ్యర్థి పై దాడి చేసిన నిందితున్ని వెంటనే అరెస్ట్ చేయాలి

**ఒడిపోయున దళిత సర్పంచ్ అభ్యర్థి పై దాడిచేయటం దుర్మార్గం**

**పోలిస్ ఉన్నత అధికారుల విచారణ నిష్పక్షపాతంగా జరపాలి**

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**- డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు**




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా అనాజీపూర్ గ్రామానికి చెందిన పారునంది యాదగిరి తాజాగా అనాజీపూర్ సర్పంచ్ గా పోటిచేసిన ఒడిపోయున అభ్యర్థి మాదిగ సామాజిక వర్గానికి చెందిన పారునంది యాదగిరి పై దాడి చేసిన ముదిరాజ్ కులానికి చెందిన నీల స్వామి పై విచారణ త్వరితగతిన పూర్తిచేసి చట్టపరమైన చర్యలు తుసుకొవాలని మంగళవారం నాడు గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ఏసిపి అఫీస్ కు వచ్చిన సందర్భంగా బాధితుడు యాదగిరి ని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణుతో కలిసి పోలిస్ ఉన్నత అధికారులను కొరారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ... తాజాగా జరిగిన సర్పంచ్ ఎలక్షన్ లో అనాజీపూర్ గ్రామ సర్పంచ్ గా పోటిచేసిన పారునంది యాదగిరి ఓడిపోవడంతో నిరూత్సహంతో, ఒకింత బాధతో ఉన్న యాదగిరి కుటుంబాన్ని అకారణంగా కలుగజెసుకొని గతంలో కేసులున్న వ్యక్తి ముదిరాజ్ కులానికి చెందిన నీల స్వామి మరికొంత మంది ఈ నెల 25 వ తేది నాడు యాదగిరి కుటుంబంపై మూకుమ్మడి దాడిచేసి,స్కూటీ నుండి రాడ్ గుంజి గువ్వలు పలిగేలా కొట్టిన వారందరిపై చట్టపరంగా కఠిన చర్యలు తిసుకొవాలని డిమాండ్ చేశారు. ఎసిపి అధికారుల విచారణ త్వరితగతిన పూర్తిచేసి నిజనిజాలు తెల్చి నిందితులను శిక్షించి బాధుతునికి చట్టపరంగా రక్షణ కల్పించాలని కోరారు. లేని యేడల దళిత సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చెస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కర్రొని దుర్గేష్, రాములు, పర్శరాములు, కృష్ణ, రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ గ్రామంలో తాగునీటి సమస్యపై... అర్ డబ్ల్యూఎస్ అధికారుల ఫీల్డ్ విజిట్...

**దుబ్బాక మేజర్ న్యూస్...**



అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలో కొనసాగుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ విజ్ఞప్తికి స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెంటనే చర్యలు తీసుకొని అర్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు మంగళవారం రోజున సాయంత్రంఅర్ డబ్ల్యూ ఎస్ డీఈ విక్రమ్ ఏ ఈ నరేష్ బొప్పాపూర్ గ్రామాన్ని సందర్శించి తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు గ్రామంలోని బాధిత ప్రజలతో నేరుగా మాట్లాడి నీటి సరఫరాలో ఉన్న లోపాలు బోర్వెల్స్ పైపులైన్ల సమస్యలు తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు వివరంగా తెలుసుకున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు తీసుకుంటామని ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామ సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో ఫీల్డ్ విజిట్ ఏర్పాటు చేసిన ఎంపీ రఘునందన్ రావు కు అలాగే గ్రామానికి వచ్చి సమస్యను పరిశీలించిన అర్ డబ్ల్యూ ఎస్ డీఈ విక్రమ్ ఏఈ నరేష్ కు గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ముఖ్యంగా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోనాపురం పద్మ, వార్డు సభ్యులు దొడ్ల హరికృష్ణ గౌడ్ గవ్వల బుజ్జి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మూగజీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సనాధుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్ లు గొర్రె,మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు, గొర్రె మేకల ఆరోగ్యం, వాటి పెరుగుదలకు నట్టల నివారణ మందు ఎంతో దోహదపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



మండల కేంద్రంలో రామాలయ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారుజామున ఐదు గంటలకు నుండి సుప్రభాతం మహా మంగళ హారతి సేవలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి మరియు వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించినా ప్రధాన అర్చకులు వెంకటరమణ,ప్రత్యేక పూజలు చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకుని మొక్కులు మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయంలో భజన బృందం చేత భజన పాటలతో అలరించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ మాజీ సర్పంచ్ నవీన్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య మున్నీ పంతులు పండరి హరీష్,వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలి..



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండ వెల్లి రేణుక ఎల్లమ్మ వారి కరుణా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారిని మంగళవారం మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రత్యేక పూజలు చేసుకుని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన యాదవరెడ్డి కి ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ కార్యదర్శి యాదగిరి ఒగ్గు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మీడియతో మాట్లాడుతూ 75 ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఈ అమ్మవారిని భక్తులు అత్యంత భక్తి శ్రద్దల తో పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటే అంత శుభం జరుగుతుందని ఇక్కడి భక్తుల నమ్మకమని పేర్కొన్నారు. ఇతర జిల్లాల నుంచి ఈ అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు మంగళవారం, ఆదివారం రోజుల్లో ఎక్కువగా వస్తుంటారని తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మాజీ సీఎం తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ తన బాల్య దశలో ఈ పవిత పుణ్య క్షేత్రాన్ని దర్శించుకున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో బిట్ల పర్శరాములు, దండు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# దుంపలకుంట దొంగతనం కేసులు చేదించిన పోలీసులు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో దుంపలకుంట లో దొంగతనం కేసులోదొంగలను పట్టుకున్న పోలీసులుకుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద జరిగిన దొంగతనం కేసులను కుల్చారం పోలీసులు విజయవంతంగా చేధించారు.ఈ కేసులో నిందితుడిగా సంపంగి శివకుమార్ వడ్డే కుమార్, తండ్రి మల్లయ్య, వయసు 34 సంవత్సరాలు, వృత్తి లేబర్, నివాసం దుంపలకుంట గ్రామం, కొల్చారం మండలం, మెదక్ జిల్లాగా గుర్తించారు. ఇతడు చిన్నప్పటినుండి మద్యం మరియు చెడు వ్యసనాలకు బానిసై, గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదై, సుమారు ఐదు నెలల క్రితం జైలు నుండి విడుదలైన అలవాటైన నేరస్తుడిగా గుర్తించారు.తేదీ 28.12.2025 నాడు రాత్రి సుమారు 12:00 గంటలకు, మద్యం సేవించిన అనంతరం, తన ఇంటి నుండి ఒక గడ్డపార తీసుకొని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదును దొంగలించాడు. ఈ ఘటనలపై సిఆర్. నెంబర్.213/2025 %డ% 214/2025, యు/సెక్షన్ 331(4), 305 బిఎన్ఎస్. కింద కేసులు నమోదు చేయబడ్డాయి.తేదీ 30.12.2025 నాడు ఉదయం సుమారు 05:00 గంటలకు, కుల్చారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో అతని వద్ద నుండి రూ.18,500/- నగదు మరియు దొంగతనానికి ఉపయోగించిన సుమారు మూడున్నర అడుగుల పొడవు గల గడ్డపారను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని న్యాయస్థానానికి హాజరు పరచి రిమాండ్‌కు పంపించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి.

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....**



జిల్లాలోని మున్సిపల్ మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్ తో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలన్నారు.వార్డుల వారీగా తుది ఓటరు జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలను కూడా ఖరారు చేసి జనవరి 10న ప్రకటించాలని ,ఆ ఆదేశాల్లో స్పష్టం చేసిందన్నారు.ఈ నెల 30న మున్సిపాలిటీల వారీగా వివరాలు సరిచూసుకోవాలని, 31వ తేదీన వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జనవరి 1న పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల ముసాయిదా ప్రకటించాలని స్పష్టం చేశారు. 5వ తేదీన మున్సిపల్ కమిషనర్లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, 6వ తేదీన జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని వివరించారు.10వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రకటించాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నియోజకవర్గ మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయం.. రామాలయం మంగళవారం భక్తులతో కిటికీటలాడాయి.. ఉదయం నుండి భక్తులు వెంకటేశ్వర స్వామి ఆలయం రామాలయం ఆలయాలలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు..

# విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి..

## మండల విద్యాధికారి వెంకటేశం..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు విధి నిర్వహణలో చేసిన సేవలు ఎంతగానో గుర్తింపునిస్తాయని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమంగళ ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని



మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఉద్యోగ విరమణ పొందిన సుమంగలను పూలమాలలు సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ రావు గౌరవ అధ్యక్షులు బొబ్బరి శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఆశయ్య పేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపి ప్రసన్నకుమార్ సంతోష్ కుమార్ రాములు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా దుబ్బాక శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న.. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**దుబ్బాక మేజర్ న్యూస్...**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళ వారం రోజున దుబ్బాక శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకుని అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు విజయలక్ష్మి. అదే విధంగా ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్ చింత రాజు గుప్తా ప్రత్యేకంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి కూడవెల్లి దేవస్థానం చైర్మన్ ఉషయ్య గారి రాజి రెడ్డి సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్ యువ నాయకులు కీసర స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు..



**మేజర్ న్యూస్, నంగునూరు:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం నంగునూరు మండలంలోని కోనాయిపల్లి ,పాలమాకుల, నంగునూరు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం ఐదు గంటల నుంచే ఉత్తరం ద్వారం ద్వారా స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. మండల చుట్టుపక్కల గ్రామాల నుంచి వైకుంఠ ద్వార దర్శనం కోసం వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నంగునూరు లోని మంగు వారి ధార్మిక సేవ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు పలువురు అధికారులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్, ఎడి సుధాకర్ రెడ్డి, ఏఈ మారుతి, జిల్లా విద్యా అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఏంఈఓ దేశిరెడ్డి, ఆర్టిసి సిద్దిపేట డిపో మేనేజర్ భవభూతి, గ్రామ సర్పంచ్ సనాథుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్,మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మంగు రాధా కిషన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

# ఆకస్మాత్తుగా తనిఖీ

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహణ విధానాలు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను సవివరంగా పరిశీలించారు. నేరాల నియంత్రణలో మరింత చురుకైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పునరావృత నేరాలపై కఠినంగా వ్యవహరించాలని తూప్రాన్ డీఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ఆస్తి సంబంధిత నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు డివిజన్ మరియు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ గారు స్పష్టం చేశారు.